# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 23 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4




## సిల్వర్ జూబ్లీ వేడుకలకు మంత్రి జూపల్లికి ఆహ్వానం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 22. మంగళవారం సచివాలయంలో మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు ని శ్రీ రామ్ నారాయణ కేడియా డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ కార్యక్రమానికి ఆహ్వానించినా తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ కామారెడ్డి జిల్లా మైనారిటీ ఛైర్మెన్ ఖలేఖ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి

భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి

ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 22. ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి

..మిగతా 3లో

## హెల్మెట్‌తోనే ప్రాణాలకు రక్షణ

ప్రజలకు హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న రుద్రూర్ ఎస్సై సాయన్న



రుద్రూర్ ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): రుద్రూర్ మండలంలోని రాణంపల్లి రోడ్డు వద్ద మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలో రోడ్డు ప్రమాదాల్లో ఎవ్వరూ గాయపడకూడదనే సంకల్పంతో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ సాయన్న తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ చట్టంపై అవగాహన సదస్సు

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపెట్ మండలంలో ధర్మారెడ్డి గ్రామంలో మంగళవారం వక్ఫ్ సవరణ చట్టం 2025 పై అవగాహనా సదస్సునిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఆర్టికల్చర్ కన్వీనర్ గంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ చట్టంపై వచ్చిన అపోహలను తొలిగించడానికి బీజేపీ ఆధ్వర్యంలో జన జాగరణ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,వక్ఫ్ సవరణ చట్టం నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికే

..మిగతా 2లో



## భూమి కబ్జా చేస్తున్నారని ఆవేదన

కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 22 కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రామేశ్వరపల్లి శివారులో మున్సిపల్ పర్మిషన్ లేకుండా జీవదాన్ కాన్వెంట్ భూమిలో ప్రహరీ నిర్మిస్తున్నారని బాధితురాలు హేమలత ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొచ్చినా పట్టించుకోకుండా నిర్మాణం కొనసాగిస్తున్నారని వాపోయారు. తమ కుటుంబానికి మొత్తం మూడు ఎకరాల 28 గుంటల భూమి ఉందని జీవదాన్ కాన్వెంట్ కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా సహకార అధికారి

రాజంపేట (బిక్కనూరు) ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) బిక్కనూరు మండల పరిధిలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి రామ్ మోహన్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన టెంటు, తాగునీటి సౌకర్యం, రికార్డుల నిర్వహణ వంటి ఏర్పాట్లను జాగ్రత్తగా పరిశీలించారు. కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన రామ్ మోహన్, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి రమేష్, మానిటరింగ్ అధికారి నాగేష్, సంఘ సీఈఓ మోహన్ గౌడ్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం రైతులకు సకాలంలో, సమర్థవంతంగా సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తుందని అధికారులు తెలిపారు. రైతుల సౌకర్యం కోసం మరిన్ని మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలని, కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని రామ్ మోహన్ సూచించారు. ఈ సందర్శన రైతుల్లో విశ్వాసం పెంచి, సానుకూల స్పందనను రేకెత్తించింది. సంప్రదించండి: పిపిసి పెద్దమల్లారెడ్డి కొనుగోలు కేంద్రం లేదా స్థానిక సహకార సంఘం.

## వక్ఫ్ సవరణ చట్టంపై అవగాహన సదస్సు

మొదటి పేజీ తరువాయి...

రూపొందించబడిందని ఇతర రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో అపోహలు సృష్టించడమే కాకుండా శాంతి భద్రత సమస్యలు తలెత్తే విధంగా చేస్తున్నాయని అన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తుల ద్వారా వచ్చిన ఆదాయంతో ఇప్పటివరకు ఎలాంటి నిరుపేద ముస్లిం కుటుంబాలకు లబ్ధి చేకూరలేదని కొందరి వద్దనే ఆస్తులు ఉండడంతో వారు ధనికులుగా మారి వక్ఫ్ బోర్డును శాసించే స్థాయికి ఎదిగారన్నారు...వక్స్ సవరణ చట్టం ఏమతానికి వ్యతిరేకం కాదని ఇది ప్రజా ప్రయోజనాలు కాపాడే, వక్స్ ఆస్తుల నిర్వహణలో సమర్థను తీసుకువచ్చే చట్టమని చెప్పారు. ఈ వక్స్ చట్టంపై రైతులు, మైనార్టీలు, హిందువులు అందరూ సమగ్ర అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మాండ్లు ,నరేందర్ రెడ్డి,ఎస్టీ మోర్చా అధ్యక్షులు దేవిసింగ్,మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్,నాయకులు మల్లేష్ ,విష్ణు ,భాస్కర్ నాయక్, పోచయ్య, గణేష్ నాయక్, బాలు, రాములు,తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడిన అంతర్ జిల్లా నేరస్తుడు అరెస్టు





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 22. కామారెడ్డి జిల్లాతో పాటు వివిధ జిల్లాలలో తాళం వేసి ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నేరస్తుని కామారెడ్డి పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఏఎస్పి చైతన్య రెడ్డి తెలిపారు. మంగళవారం కామారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాలుగా వివిధ జిల్లాలలో తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలు జరుగుతున్న విషయమై దేవునిపల్లిలో (%జతీ.చీశీ%. 488/2024) ఇతర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాగా, ఈ నేరాలలో నేరస్తుడైన పంది గోటి రాము వివిధ జిల్లాలలో తిరిగి తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతూ ఇండ్లలో బీరువాలను పగలగొట్టి అందులో ఉన్న విలువైన బంగారం, వెండి, ఇతర వస్తువులను దొంగలించినాడు. ఈ కేసుల విషయములో జిల్లా ఎస్పీ కామారెడ్డి ఉత్తర్వుల మేరకు ఏ ఎస్ పి కామారెడ్డి కేసులను చేధించుటకై 2, స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. 2 స్పెషల్ టీమ్ లలోని అధికారులు వారి వద్ద ఉన్న కొద్దిపాటి ఆధారాలతో దర్యాప్తును వేగవంతం చేసి పైన తెలిపిన నేరాలకు పాల్పడిన అంతర్ జిల్లా నేరస్తుడు ని పట్టుకోవడం జరిగినది. ఈ అంతర్ జిల్లా నేరస్తుడు తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యం గా చేసుకొని తాళం వేసిన ఇంటి తలుపుల తాళములను ఇనుప రాడ్డు సాయంతో పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళాలను పగలగొట్టి అందులోనుండి విలువైన బంగారం, వెండి, ఇతర వస్తువులను దొంగలించినాడనీ అట్టి వస్తువులను తన స్నేహితుల సాయంతో బంగారపు షాపు యజమానులలో వద్ద తను దొంగిలించిన బంగారపు, వెండి సొత్తును అక్కడ అమ్మి మద్యం తాగుతూ, పేకాట ఆడుతూ జల్సా చేస్తూన్నాడు. అతన్ని అరెస్టు చేసి అతన్ని అతనితోపాటు మరో ఐదుగురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నేరస్తుల నుండి దేవునిపల్లి పోలీస్ వారు సిసిఎస్ టీం కలిసి పట్టుకోవడం జరిగిందన్నారు. వారి నుండి 6 తులాల బంగారు ఆభరణాలను మరియు 500 కేజ్ వెండి ఆభరణాలను వారి నుండి స్వాధీన పరచుకోనైనదన్నారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన పండిగోటి రాము, అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు బదనాపురం మల్లేష్, వడ్డెర నవీన్, తూప్రాన్ మండల కేంద్రానికి చెందిన శ్యామలాల్, అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు రానివార్ రాజారాం, ముల్లేవ గౌతం చౌదరి, పైన తెలిపిన అంతర్ జిల్లా నేరస్థుడు తో పాటు మరో ఐదుగురు నిందితులను (%ూ1శీ-ూ%6)లను దేవనపల్లి పోలీసు స్టేషన్ 488/2024 కేసులో సెక్షన్ 331(4), 305 బి ఎన్ ఎస్ (హెచ్ బి, బి వై, నైట్) యందు అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరిని కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతుందనీ, వీరు నిజామబాద్ జిల్లాలోని బోదన్, భీంగల్ పోలీసు స్టేషన్ ల మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో, మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో నేరాలు చేసి ఉన్నారన్నారు. స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు.- వారి నుండి 6 తులాల బంగారు ఆభరణాలను మరియు 500 గ్రాముల వెండి ఆభరణాలను వారి నుండి స్వాధీన పరచుకోనైనది. ఈ కేసులను చేదించిన ఎఎస్పీ కామారెడ్డి, కామారెడ్డి రూరల్ సి.ఐ.ఎస్.రామన్, సీసీఎస్, సిఐ శ్రీనివాస్, దేవునిపల్లి,ఎస్సై జి. రాజు, సీసీఎస్ ఎస్సై ఉస్మాన్, పిఎ స్ సిబ్బంది (ఎడ్ కానిస్టేబుల్ – కృష్ణ రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ రవి కిరణ్, రామస్వామి,వి శంకర్, రాజు, మరియు సీసీఎస్ సిబ్బంది స్వామి, శ్రీను, మైసయ్య, లక్ష్మి కాంత్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగిందన్నారు.





## రైల్వే ట్రాక్‌పై మహిళ ఆత్మహత్య యత్నం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 22. కామారెడ్డి టౌన్ బ్లూ కోల్ట్ పోలీసుల వేగమైన స్పందనతో మహిళ ప్రాణాపాయం నుండి సోమవారం రాత్రి బయటపడిందనీ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి టౌన్ బ్లూ కోల్ట్ సిబ్బంది సాహసోపేత చర్యకు వారిని అభినందిస్తున్నానన్నారు. రాత్రి సుమారు 9 గంటల 20 నిమిషాల సమయంలో, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూ కోల్ట్ - 1 బృందంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పి సి - 2577 బీ.నరసింహులు హోంగార్డు - 412 ఆర్. వసంత్‌కు డ్యూటీ సమయంలో ఒక అత్యవసర కాల్ వచ్చింది. ఆ కాల్‌లో, జయశంకర్ కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఒక మహిళ ఆత్మహత్యకు యత్నిస్తున్నట్టు సమాచారం రాగా, సమాచారం అందిన వెంటనే సదరు బ్లూ కోల్ట్ బృందం వేగంగా స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని, ఆ మహిళ ను రైల్వే ట్రాక్‌పై నుండి సురక్షితంగా రక్షించారన్నారు. తదనంతరం బాధిత మహిళకు మానసిక స్థైర్యం కలిగించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి, తగిన పర్యవేక్షణ కోసం ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనలో సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన బ్లూ కోల్ట్ సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించడం జరిగిందన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల రి వెరిఫికేషన్

**దోమకొండ- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్..**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 22. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లబ్ధిదారుల గ్రామ ఇందిరమ్మ కమిటీ ఎంపిక చేసిన లబ్ధిదారులను గుర్తించి మండల స్థాయి అధికారులను మళ్లీ వెరిఫికేషన్ చేయుటకు మంగళవారం మండలంలోని లింగుపల్లి గ్రామమునకు వెళ్లి 12 మంది లబ్ధిదరులకు ఎంపిక చేసినట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇందులో రెండు కుటుంబాల వారు ఇల్లు కట్టుకొనుటకు నిరాకరించినట్లు ఆయన తెలిపారు. మండలంలో అన్ని గ్రామపంచాయతీల ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంజూరు అయినా లబ్ధిదారులు వెంటనే ఇల్లు కట్టుకునే వారికి ఇవ్వవలసిందిగా ప్రభుత్వాదేశాలు ఉన్నందున ఇల్లులేని నిరుపేదలకు ఇట్టి పథకం వర్తింపజేయాలని రీ వెరిఫికేషన్ చేస్తున్నామని ఆయన తెలిపారు. రేపటి నుంచి మండలంలోని మిగతా గ్రామాలలోని ఇంద్రమ్మ కమిటీలు సూచించిన లబ్ధిదారులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేసిన వారి పేర్లను లిస్టు నుంచి తొలగిస్తామని ఆయన సూచించారు. తనతోపాటు ఏ ఈ బాలకృష్ణ, సెక్రటరీ తదితరులు ఉన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

మొదటి పేజీ తరువాయి...

శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు




తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద లింగంపేట్ మండలంలో భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మండలంలో 23 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయని, నేటివరకు 8 గ్రామాల్లో సదస్సులు నిర్వహించామని తెలిపారు. ఇట్టి సమావేశాల్లో పలు సమస్యలపై 810 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్ నాయక్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అటవీ అధికారిణి నికిత, ఆర్డీఓ లు వీణ, మన్నే ప్రభాకర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రుద్రూర్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమం

రుద్రూర్ ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): రుద్రూర్ మండల కేంద్రంలోని సమీ కృత మండల సముదాయ కార్యాలయంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారంపై గర్భిణీలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారంలో గల పోషకాల విలువల గురించి గర్భిణులకు వివరించారు. మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాబాయి, కెవికే శ్వేత, హెల్త్ సూపర్వైజర్ జ్యోతి, డిఎంసి స్వప్న, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీలత, విజయ్ కుమార్, నరేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానల మోహన్ రెడ్డి చొరవతో సీఎంఆర్ చెక్కును అందించారు

ప్రజాజ్యోతి, బాల్కొండ ఆర్ సి: నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలంలో నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానల మోహన్ రెడ్డి చొరవతో నర్సాపూర్ ఆర్మూర్ రజనీకాంత్ కి అక్షరాల ఒక లక్ష నాలుగువేల రూపాయల సీఎంఆర్ చెక్కులను మన రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కు కమ్మర్పల్లి మండల అధ్యక్షుడు సుంకేట రవి కొత్తూరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపిడి లింగారెడ్డి అదేవిధంగా రఫిక్ బాయ్ నర్సాపూర్ వెంకట్ గణేష్ కోయట్ గంగాధర్ మండల శేఖర్ సోమిడి గంగారం సోమిడి మల్కయ్య మండల సంజీవ్ మేకల మారుతి మేకల రాజేశ్వర్ మండల్ అశోక్ వీరందరూ కలిసి మన రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్న ఇప్పించిన చెక్కులను ఆర్మూర్ రజినీకాంత్ కి ఇవ్వడం జరిగినది ఇట్టి చెక్కులు అందుకున్న ఆర్మూర్ రజినీకాంత్ కుటుంబం అందరూ మన కోపరేటివ్ చైర్మన్ మానల మోహన్ రెడ్డి కి ఎంతో సంతోషంగా ధన్యవాదాలు తెలిపినారు.

## ఇంటర్ ఫలితాల్లో కోర్వ విజ్ఞశ్రీకి స్టేట్ సెకండ్ ర్యాంకు



రుద్రూర్ ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):మంగళవారం వెలువ డిన ఇంటర్ ఫలితాల్లో నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్ మండల పరిధిలోని అంబం (ఆర్) గ్రామానికి చెందిన కోర్వ భాగ్య, భూషణ్ దంపతుల కుమార్తె కోర్వ విజ్ఞ శ్రీ 1000/993 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించింది. ఇంటర్ ఫలితాల్లో ఆమె సెకండ్ ర్యాంకు సాధించినందుకు గాను అటు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యాసంస్థలకు ఇటు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిందని ఆమెను పలువురు అభినందించారు.



## విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

ప్రజాజ్యోతి, బాల్కొండ ఆర్ సి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఎన్ ఎస్ యు ఐ నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రెహమాన్ ఇంటర్ ఫలితాలను వెల్లడిస్తున్న తరుణంలో విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలని పరీక్షలలో తక్కువ మార్కులు వచ్చాయని లేదా ఉత్తీర్ణత సాధించలేదని క్షణికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోవద్దని ఆయన విద్యార్థులకు సూచించారు. ఇంటర్ పరీక్షలలో అత్యున్నత మార్కులు సాధించినంత మాత్రాన ఇప్పుడే అత్యున్నత స్థానానికి చేరుకోలేరని ఇంటర్ పరీక్షలలో తక్కువ మార్కులు వస్తేనో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించకపోతేనో జీవితం ఇక్కడితో ఆగిపోదని భవిష్యత్తులో మీరు సాధించాల్సింది ఇంకా చాలా ఉందని ఇంటర్ ఫలితాలు కేవలం భవిష్యత్తులో ఒక మెట్టు మాత్రమే ఎక్కిస్తుందని అదే జీవితం మాత్రం కాదని విద్యార్థులు దృష్టిలో ఉంచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలో వివిధ రంగాలలో గొప్ప గొప్ప వారంతా ర్యాంకర్లు కాదని వాళ్లంతా సగటు విద్యార్థులు మాత్రమేనని గొప్పవాళ్లలో చాలా మంది జీవితంలో ఏదో ఒక సందర్భంలో పరీక్షలు ఫెయిల్అయిన వారేనని గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు ఈ సమయంలో మనోధైర్యాన్ని కల్పించాలని ఇతర విద్యార్థులతో పోల్చి తక్కువ మార్కులు వచ్చాయానో పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేదనో పిల్లలను దూషించడం గాని మందలించడం గాని చేయకూడదని ఆయన సూచించారు. ఇంటర్ స్థాయిలోనే విద్యార్థులకు ఆయా రంగాల పట్ల ఆసక్తి ఉంటుందని ఆయా ఆసక్తిని తల్లిదండ్రులు గుర్తించి ఆ దిశగా ప్రోత్సహిస్తే జీవితంలో వారు అత్యున్నత స్థానానికి చేరుకుంటారని కేవలం మార్కులు మరియు ర్యాంకులు మాత్రమే ప్రామాణికంగా చేసుకొని మీ పిల్లల భవిష్యత్తును అంచనా వేయకండి అని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు లో దీపక్,శశాంక్, భువన్, సంపత్ ,లక్ష్మణ్,కుషల్ తదితరులు పాల్గొన్నారు.



## సహపంక్తి భోజనంలో విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి

ప్రజా జ్యోతి, బాల్కొండ ఆర్ సి: నిజామాబాద్ జిల్లా ముప్కల్ మండలం కొత్తపల్లి గ్రామం లో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి లబ్ధిధరుడు కోట కాంతారావు ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు, ఇట్టి కార్యక్రమంలో వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కోతింటి ముత్యం రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు మాగ్గిడి ముత్యం రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద రవి,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి దుప్పట్లు పంపిణీ చేసిన ఎస్సై

**ఎల్లారెడ్డి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** మండలంలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన కుమ్మరి పెద్ద నాగయ్య నివాసమైన గుడిసెలో ఈ నెల 13వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో గుడిసె పూర్తిగా కాలిపోయి తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్ద నాగయ్య తన కూతురు యశోద, అల్లుడు తిరుపతి మరియు మనవళ్లు నవీన్, జశ్వంత్‌తో కలసి నివసింస్తున్నారు. ప్రమాదం అనంతరం కుటుంబానికి దుస్తులు తప్ప మరేమీ మిగలలేదు. ఆ కుటుంబం ప్రస్తుతం అతి దుర్భర పరిస్థితుల్లో ఉండడంతో ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ మహేష్ ఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు వెంటనే బ్లాకెట్లు, దుప్పట్లు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కుటుంబానికి తోచినంత సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.సహాయం అందించదలచిన వారు కింది ఖాతా ద్వారా తమ విరాళాన్ని పంపించవచ్చు:పెద్ద నాగయ్య - ఎస్బీఐ అకౌంట్ నెంబర్ 34338243777



## వజ్రోత్సవ సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**రాజంపేట (భిక్కనూర్) ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** భిక్కనూర్ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తి వద్ద జరిగే భారత రాష్ట్ర సమితి వజ్రోత్సవ సభలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యకర్తల భాగస్వామ్యమే పార్టీ బలానికి నిదర్శనమని ఆయన తెలిపారు. వజ్రోత్సవ సభ ద్వారా ప్రజలకు పార్టీ పాలనలో సాధించిన విజయాలను వివరించేందుకు ఇదొక గొప్ప అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సొసైటీ ఛైర్మన్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహభరితంగా సమావేశాన్ని కొనసాగించారు.

## రైతు బిడ్డకు రాష్ట్ర స్థాయి ర్యాంకు



**కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 22** ఇంటర్మీడియట్ ఫలితాల్లో బిక్కనూర్ మండలం అంతంపల్లి గ్రామానికి చెందిన వలకొండ చర్విత ఎంపీసీలో 995 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. విద్యార్థిని తల్లిదండ్రులు వెంకట్ రెడ్డి-అనురాధ దంపతులు వ్యవసాయం చేస్తూ తమ కూతురుని చదివించారు. చర్విత రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడంతో గ్రామస్థులు ఆమెను అభినందించారు.

# ఇంటర్ పరీక్షల్లో మెరిసిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



B Anjali



P Madhu Latha



J Anjali



K Harika



G Deeksha



K Samyal Das

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండల కేంద్రంలోని మోడల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. సెకండియర్ ఎంపీసీలో అంజలి 912,బైపీసీలో మధులత 878,సీఈసీలో జే.అంజలి 872,మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో కే హారిక 446, బైపీసీలో జి. దీపికా 365,స్వామిదాస్ 359 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో 67మంది విద్యార్థులకు 28 మంది,సెకండియర్‌లో 102మందికి 40మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు అభినందించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 45 మందికి 45 మంది ఫెయిల్ అయ్యారు.

## రాజంపేటకు గర్వకారణం

## గుంటుకు స్వజిత విశ్వమితి

### ఇంటర్ ఎంఫీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఎంపిక



**రాజంపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన గుంటుకు స్వజిత విశ్వమితి ఇంటర్మీడియట్ ఎంఫీసీ విభాగంలో 461 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 145వ ర్యాంకును అందుకొని తన గ్రామానికి, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది. హైదరాబాద్‌లోని మలక్‌పేట్ ఎస్సార్ గాయత్రి జూనియర్ కాలేజీలో చదువుతూ ఈ ఘనతను సాధించింది. స్వజిత తల్లిదండ్రులు గుంటుకు సతీష్ కుమార్ మరియు సిపర్న దంపతులు కుమార్తె విద్యాభివృద్ధికి అందించిన అద్భుతమైన మద్దతు ఈ విజయానికి ప్రధాన కారణమైంది. ఆమె కఠిన శ్రమ, అంకితభావం, గురువుల మార్గదర్శనం ఈ విజయానికి బలమైన ఆధారమయ్యాయి. ఈ సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలోని గ్రామస్థులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె సాధించిన ఘనత స్థానిక యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభిప్రాయపడ్డారు. స్వజిత భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తూ పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు. తన విజయాన్ని తల్లిదండ్రులు, గురువులు, కాలేజీకి అంకితం చేస్తూ, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని స్వజిత తెలిపింది. ఈ విజయం తన కలల దిశగా వేసిన తొలి మైలురాయిగా భావిస్తున్నట్లు తెలిపింది. స్వజిత సాధించిన ఈ గౌరవం, కఠినశ్రమ మరియు నిబద్ధత ఉన్న విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని, రాజంపేట మండల కేంద్రానికి ఇది గర్వకారణంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



### తెలంగాణ భూభారతి చట్టం 2025పై

## రైతుల అవగాహన సదస్సులో పాల్గొన్న ఛైర్మన్ అన్వేష్ రెడ్డి

**ప్రజాజ్యోతి, బాల్కొండ ఆర్ సి** నిజామాబాద్ జిల్లా, ముప్కాల్ మండల కేంద్రంలో నిర్వహించిన 'తెలంగాణ భూభారతి చట్టం 2025' పై రైతుల అవగాహన సదస్సులో, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మరియు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే

**ప్రజా జ్యోతి, బాల్కొండ ఆర్ సి:** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషణ పక్షంలో భాగంగా ప్రాజెక్టు పరిధిలో 6 మండలాలు భీంగల్ వేల్పూర్ సిరికొండ మోర్తాడ్ ఏర్గట్ల కమ్మర్పల్లి అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది ప్రీస్కూల్ పిల్లలతో పాటు డ్యాన్స్ ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళ కమిషనర్ సుదాలక్ష్మి %ఐబొ% రసూల్ బి హెల్త్ డిపార్ట్మెంట్ సులోచన ప్రాజెక్టు సిడిపిఓ స్వర్ణలత ఏ సిడిపిఓ జ్ఞానేశ్వరి మెడికల్ ఆఫీసర్ అజయ్ పవర్ సూపర్వైజర్లు టీచర్లు తల్లులు కోఆర్డినేటర్లు పాల్గొన్న వారిని ఉద్దేశించి డి డబుల్ ఓ రసూల్ బి మాట్లాడుతూ మండలాల్లో గ్రామాల్లో ఉన్న అంగన్వాడి సెంటర్లకు గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లిదండ్రులు వెళ్లి అవగాహన తీసుకోవాలి. ఆకు కూరలు,కూరగాయలు,గుడ్లు,మంచి పోషకా హారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు. చిన్నారులతో పాటు గర్భిణీలు,బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని,అప్పుడే శరీరంలో పోషక లోపం లేకుండా ఆరోగ్యావంతంగా ఉంటా రని మండలాల్లో గ్రామాల్లో అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్వావాడ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలకు పౌష్టికహారం పై అవగాహన కల్పిస్తారు. చిన్నారు లకు ఎటువంటి పోషక లోపం లేకుండా పౌష్టికాహారాన్నిఅందించాలని సూచిస్తారు. తల్లులకు పౌష్టి కాహారం తీసుకునే విధానం,వాటి లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యల గురించి . పుట్టిన పిల్లల నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు తాగించడం ఎంతో శ్రేయస్కారమని పిల్లలతో పాటు గర్భిణీలు,తల్లులు ఆకు కూరలు, కూరగాయలు,గుడ్లు మొలకత్తిన విత్త నాలను తప్పనిసరిగా తీసుకోవాలాని,సరైన సమ యంలో పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యావం తులుగా,దృడంగా ఉంటారని అన్నారు. ముఖ్యం గా గర్భిణీ మహిళలు డెలివరీ అయినా వెంటనే పుట్టిన బిడ్డకు తమ చనుబాలు పట్టాలని,తద్వా రా మొదట వచ్చే మోర్రు పాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని సూచించారు. బిడ్డకు పోషక లోపం లేకుండా బలంగా ఉండాలంటే బిడ్డకు తల్లి పాల ను పట్టాలన్నారు. తల్లి పాలల్లో అనేక పోషకాలు ఉంటాయాని,అంతేకాకుండా తల్లి తన పాలను పట్టడం వల్ల రోగానిరోధక శక్తి అమితంగా పెరిగి ఎలాంటి వ్యాధులు రాకుండా బిడ్డను ఆరోగ్యంగా కాపాడుతుందని సూచించారు. పిల్లలకు శారీరక, మానసిక పోషక లోపం ఏర్పడకుండా,విటమిన్స్, ప్రొటిన్స్,మినరల్స్ ఇంకా అనేక పోషక లోపం ఏర్పడి బలహీనంగా మారుతారని అన్నారు. పిల్లల యొక్క ఆరోగ్య స్థితి గురించి పోషక లోపాలను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ తో పాటు చిన్నారుల తల్లులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.